# మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**నారాయణపేట ప్రతినిధి జూలై 10 (ప్రజా జ్యోతి) :** నారాయణపేట జిల్లాలో మహిళలు, యువతులు, బాలికల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ షీ టీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఆహ్‌టు) సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తున్నారని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ శ్రీకా ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలు, బాలికలు ఆకతాయిల వేధింపులు, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, గృహహింస,

వివరాలు 3లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
మహబూబ్‌నగర్
ప్రతి అక్షరం ప్రజల కోసం
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
శనివారం 11, జులై 2026 | www.prajajyothinews.com | పేజీలు :7

# పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం-సర్పంచులు--కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలి:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

## -గ్రామ పంచాయతీ నిధులను సద్వినియోగం చేసుకోవాలి



**గద్వాల జూలై 10(ప్రజా జ్యోతి):**గ్రామ పంచాయతీలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే వివిధ నిధులతో పాటు పన్నుల ద్వారా సమకూరే జనరల్ ఫండ్‌ను గ్రామాల సమగ్ర అభివృద్ధికి సమర్థవంతంగా వినియోగించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు. శుక్రవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అలంపూర్ నియోజకవర్గ సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులకు గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ)పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.గ్రామాల్లో నిధుల సక్రమ వినియోగానికి సమగ్ర అభివృద్ధి ప్రణాళిక దోహదపడుతుందని పేర్కొన్నారు.జూన్ మొదటి వారంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభల్లో ఘన వ్యర్థాల నిర్వహణ (సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్)పై అవగాహన కల్పించినందున,గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ (ఎన్ఎఫ్‌బీఎస్) అమలులో జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిందని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ఇప్పటివరకు సుమారు1,600 మంది అర్హులైన కుటుంబాలు దరఖాస్తు చేసుకోగా,600 మందికి పైగా లబ్ధిదారుల ఖాతాల్లో రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయం జమ చేసినట్లు వెల్లడించారు.పాఠశాలల్లో

వివరాలు 2లో..

# సర్ ప్రోగ్రాం కి.. రాజకీయ పార్టీలు సహకరించాలి

## -ప్రతి వారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నాం

## --జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్



**నాగర్ కర్నూల్ జులై 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) :** జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పూర్తిస్థాయి పారదర్శకత, నిష్పాక్షికతతో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు చేపడుతున్న ఈ కార్యక్రమం పురోగతిపై ప్రతి వారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో అమలవుతున్న చర్యలను ఎప్పటికప్పుడు..

వివరాలు 2లో..

# భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలి

## - జాతీయ రహదారులు, నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణపై జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సమీక్ష



**మహబూబ్‌నగర్, జూలై 10 (ప్రజా జ్యోతి బ్యూరో) :** జిల్లాలో జాతీయ రహదారులు, నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ), రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులతో నిర్వహించిన..

వివరాలు 2లో..

# ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణలో డిజిటలైజ్ ప్రక్రియ వేగవంతం చేయాలి




**నారాయణపేట ప్రతినిధి జూలై 10 (ప్రజా జ్యోతి)** ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న డిజిటలైజ్ ప్రక్రియ వేగవంతం చేయాలని భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ పవన్ కుమార్ శర్మ అన్నారు. శుక్రవారం న్యూ ఢిల్లీ నుంచి కార్యదర్శి నవీన్ కుమార్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రధాన

వివరాలు 2లో..

## పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం-సర్పంచులు--కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలి:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

మరుగుదొడ్లు,ప్రహరీ గోడల నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినందున పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.అలాగే విలేజ్ ఆర్గనైజేషన్ భవనాలు,అవసరమైన గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి స్థలాలను గుర్తించి ప్రతిపాదనలు పంపించాలని తెలిపారు.స్వచ్ఛ భారత్ మిషన్ నిధులతో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి అర్హులైన లబ్ధిదారులను ప్రోత్సహించాలని,క మ్యూనిటీ ఇంకుడు గుంతలు,సానిటరీ కాంప్లెక్స్‌ల నిర్మాణానికి ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు .ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను షెడ్యూల్ ప్రకారం విజయవ ంతంగా నిర్వహించేందుకు ప్రజాప్రతిని ధులు అధికార యంత్రాంగానికి పూర్తి సహకారం అందించాలని కోరారు .సర్పంచులు,పం చాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేస్తూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ పిలుపుని చ్చారు . ఈ సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ అనిల్ కుమార్,అదనపు కలెక్టర్ నర్సింగరావు,డీఆర్డీఓ ముషాహిదా బేగం,డీపీఓ శ్రీకాంత్ డీఎల్పీఓ ప్రవీణ్ కుమార్ రెడ్డి,ఎంపీడీవోలు,ఎంపీఓలు,సర్పంచులు,పం చాయతీ కార్యదర్శులు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణలో డిజిటలైజ్ ప్రక్రియ వేగవంతం చేయాలి




ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ... ఎన్నికల జాబితాలో పారదర్శకత ప్రజాస్వామ్య బలోపేతానికి కీలకమని అన్నారు. ప్రతి ఎన్నికకు ముందు ఎన్నికల జాబితాను నవీకరించవలసిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా ఎన్నికల అధికారి, ఢ జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక మాట్లాడుతూ..... భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల ప్రకారం ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మ్యాపింగ్ చేసిన డాటా ఆధారంగా ఎన్యుమరేషన్ ఫారాలను సరిచూసుకొని డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. ఇంటింటి సర్వేలు, బూత్ స్థాయి అధికారుల పని తీరు, ఓటరు జాబితాలో పేర్ల నమోదు, తొలగింపు, సవరణ ప్రక్రియలను ఖచ్చితత్వంతో నిర్వహించాలని ఆదేశించారు.ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా మిగిలిన ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి ఈ నెల 24 తేదీ నాటికి డిజిటైజేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ నిర్ణీత కాల వ్యవధిలో ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని, గతంలో కూడా 2002, లో ప్రత్యేక సవరణ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఏ ఒక్క అర్హులైన పౌరుడు ఓటు హక్కు కోల్పోకుండా, అనర్హులు జాబితాలోకి చేరకుండా క్షేత్రస్థాయి ఎన్నికల అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారమ్ అందజేసిన ఓటర్లందరినీ ముసాయిదా జాబితాలో చేర్చడం జరుగుతుందని, విచారణ లేకుండా ఏ ఓటరు పేరును జాబితా నుండి తొలగించకూడదని తెలిపారు. దరఖాస్తుదారులకు తగిన విచారణ ద్వారా వారి అర్హతను ధృవీకరించిన అనంతరం తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. తుది జాబితా ప్రచురణ తర్వాత ఎవరైనా అసంతృప్తిగా ఉంటే జిల్లా మేజిస్ట్రేట్‌కు అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సవరణ ప్రక్రియలో భాగంగా పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ చేపట్టడం జరుగుతుందని, ఏ పోలింగ్ కేంద్రంలోనూ 1,200 కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉండకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. నారాయణ పేట జిల్లాలో ప్రతీ బిఎల్ ఓ రోజూ 100 మంది ఓటర్ల వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ తహాసిల్దారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను, డిప్యూటీ కలెక్టర్ ఫణి రాజ్, ఎన్నికల విభాగం అధికారిని జయసుధ పాల్గొన్నారు.

## మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

**నారాయణ పేట ప్రతినిధి జూలై 10 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట జిల్లాలో మహిళలు, యువతులు, బాలికల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ షీ టీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ూుఖ) సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తున్నారని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ×ూా ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలు, బాలికలు ఆకతాయిల వేధింపులు, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, గృహహింస, లైంగిక వేధింపులు లేదా ఇతర ఏ విధమైన అన్యాయాలకు గురైనప్పుడు భయపడకుండా ధైర్యంగా పోలీసులను సంప్రదించాలని కోరారు.పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, పార్కులు, ప్రజా ప్రదేశాలు, గ్రామాలు, కాలనీలు, కార్యాలయాలు తదితర ప్రాంతాల్లో మహిళలు, విద్యార్థినులు ఎలాంటి వేధింపులకు గురైనా వెంటనే షీ టీమ్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మహిళలపై జరిగే ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యంతో స్వీకరించి, విచారణ చేపట్టి నిందితులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.మైనర్ బాలికలను వేధించినా, అసభ్యంగా ప్రవర్తించినా, లైంగిక వేధింపులకు పాల్పడినా, సోషల్ మీడియా ద్వారా అసభ్య సందేశాలు పంపినా, ఫోటోలు లేదా వీడియోలతో బ్లాక్‌మెయిల్ చేసినా, వెంటాడినా సంబంధిత నిందితులపై పోక్సో (ూూజూూ) చట్టం కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఇటువంటి నేరాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.గృహహింసకు గురవుతున్న మహిళలు కూడా మౌనంగా బాధపడకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని, బాధితులకు అవసరమైన న్యాయం అందించేందుకు పోలీసు శాఖ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. మహిళల ఫిర్యాదులపై సత్వర స్పందనతో పాటు నిందితులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.జిల్లా వ్యాప్తంగా షీ టీమ్స్ ఆధ్వర్యంలో గ్రామాలు, పట్టణాలు, పాఠశాలలు, కళాశాలల్లో మహిళా భద్రత, సైబర్ నేరాల నివారణ, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ తదితర సామాజిక మాధ్యమాల్లో అపరిచితులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని, వ్యక్తిగత ఫోటోలు, వీడియోలను నిర్లక్ష్యంగా పంపవద్దని, అనుమానాస్పద లింకులు లేదా ఖాతాలను వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.మహిళలు, బాలికలు నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయలేని పరిస్థితుల్లో షీ టీమ్ ఫోన్ నంబర్ 8712670398 లేదా డయల్--100కు సమాచారం అందించాలని కోరారు.ి ర్యాదు చేసిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు.

## భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలి

సమీక్ష సమావేశంలో భూసేకరణ పనుల పురోగతిని ఆమె సమీక్షించారు. సమావేశంలో భారత్‌మాల జాతీయ రహదారి ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ, పరిహారం చెల్లింపులు, మ్యూటేషన్, రహదారి నిర్మాణ పనుల పురోగతిపై అధికారులు కలెక్టర్‌కు వివరించారు. కొన్ని ప్రాంతాల్లో భూసేకరణ పూర్తై రహదారి నిర్మాణం పూర్తయిందని, మరికొన్ని ప్రాంతాల్లో భూసేకరణ, పరిహారం చెల్లింపులు, మ్యూటేషన్ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. భూత్పూర్ మండలంలోని కోడూరు--హస్నాపూర్ గ్రామాల పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులపై కూడా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జాతీయ రహదారి నిర్మాణ పనులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలస్యం కాకుండా భూసేకరణను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. జడ్చర్లలో జాతీయ రహదారి పక్కనున్న ఇన్‌స్పెక్షన్ బంగ్లా భూములకు సంబంధించిన అంశంపైనా చర్చించారు. మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి సంబంధించిన పెండింగ్ భూసేకరణ పనులపై సమీక్షిస్తూ, చట్టపరమైన ప్రక్రియలు పూర్తయిన వెంటనే అవార్డులు జారీ చేయాలని, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి రెండు, మూడు రోజులకు ఒకసారి పురోగతిని సమీక్షిస్తూ గడువులోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రాజీవ్ భీమా, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించి మిగిలిన భూసేకరణను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగమైన రిజర్వాయర్ల భూసేకరణ అంశాలను కూడా సమీక్షించారు. ప్రభుత్వానికి పంపాల్సిన నివేదికలు, ప్రతిపాదనలను ఆలస్యం చేయకుండా పంపించాలని అధికారులకు సూచించారు. ఉదండాపూర్ రిజర్వాయర్‌కు సంబంధించి రైతులకు పరిహారం చెల్లింపులు, పెండింగ్ కేసుల పరిష్కారం, హైకోర్టులో ఉన్న కేసులపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. భూసర్వేలను వేగవంతం చేసేందుకు అవసరమైతే అదనపు లైసెన్స్ సర్వేయర్లను వినియోగించాలని, రోజువారీ పురోగతి నివేదికలను సమర్పించాలని సూచించారు. ఉదండాపూర్ పునరావాస పనులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణను కూడా సత్వరం పూర్తి చేయాలని, ఎక్కడైనా సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, ఆర్డీవో నవీన్, భూ సర్వే రికార్డుల శాఖ ఏడీ అశోక్, ఎన్‌హెచ్ఏఐ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్ ప్రోగ్రాం కి.. రాజకీయ పార్టీలు సహకరించాలి

సమీక్షిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొని, బూత్ స్థాయి అధికారుల (బీఎల్‌వోలు) ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమానికి సంబంధించిన పలు అంశాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఓటరు నమోదు, పేర్ల సవరణ, చిరునామా మార్పులు, ఇంటింటి సర్వే నిర్వహణ, బీఎల్‌వోల పనితీరు తదితర అంశాలపై తమ అభిప్రాయాలు, సూచనలు, అభ్యంతరాలను సమావేశంలో వివరించారు.రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రస్తావించిన ప్రతి అంశాన్ని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ శ్రద్ధగా విని, సంబంధిత అధికారులకు తక్షణమే అవసరమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ప్రతి ఫిర్యాదు, ప్రతి అభ్యర్థనను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...., ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఓటరు జాబితా ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేస్తున్నామని, అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకుంటూనే, అర్హత కోల్పోయిన వారి వివరాలను నిబంధనల ప్రకారం తొలగించడం, అవసరమైన సవరణలు చేపట్టడం వంటి ప్రక్రియలను పూర్తి పారదర్శకతతో నిర్వహిస్తున్నామని వివరించారు.ఓటరు జాబితా తయారీ ప్రక్రియలో రాజకీయ పార్టీల భాగస్వామ్యం అత్యంత కీలకమని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలు, ప్రజల నుంచి వచ్చే సూచనలు, అభ్యంతరాలు, ఫిర్యాదులను రాజకీయ పార్టీల ప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటిని వెంటనే పరిశీలించి తగిన చర్యలు తీసుకునేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు. రాజకీయ పార్టీల సహకారంతో ఎన్నికల ప్రక్రియ మరింత విశ్వసనీయంగా, పారదర్శకంగా కొనసాగుతుందన్నారు.బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను ధృవీకరిస్తున్నారని, కొత్త ఓటర్ల నమోదు, పేర్ల సవరణ, చిరునామా మార్పులు, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన వారి పేర్ల తొలగింపు వంటి ప్రక్రియలు ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని, ఏవైనా మార్పులు లేదా సవరణలు అవసరమైతే నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రవికుమార్‌తో పాటు గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, బాలకృష్ణ, ఎండి హుస్సేన్, నరసింహ, రామకృష్ణ, తదితరులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం స్పందించాలి

**-వామపక్ష విద్యార్థి సంఘాలు**

**-జిల్లాలో విజయవంతమైన విద్యాసంస్థల బంద్**



**గద్వాల జూలై 10(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల కమిటీ పిలుపు మేరకు నిర్వహించిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ జోగులాంబ గద్వాల్ జిల్లా వ్యాప్తంగా విజయవంతమైందని సంఘాల నాయకులు తెలిపారు.ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు,డిగ్రీ కళాశాలలు తదితర విద్యాసంస్థలు బంద్‌కు మద్దతుగా స్వచ్ఛందంగా మూతపడ్డాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ,బంద్‌ను విజయవంతం చేసిన విద్యాసంస్థల యాజమాన్యాలు,ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు,ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం ప్రజలు చూపిన ఐక్యత ప్రభుత్వానికి గట్టి సందేశమని అన్నారు.గత ఆరు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.10,500 కోట్ల స్కాలర్‌షిప్‌లు,ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేలకే పరిమితం చేసే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని, విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని,ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు,లెక్చరర్ల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని కోరారు .కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించడంతో పాటు జి.ఓ.నెం.7, 8, 9లను రద్దు చేయాలని,విద్యార్థి సంఘాల ఎన్నికలను వెంటనే నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ బంద్ విజయంతోనైనా ప్రభుత్వం స్పందించి విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని,లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అలాగే గద్వాల్ జిల్లా వ్యాప్తంగా బంద్ కు సహకరించని ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలపై భవిష్యత్ కార్యాచరణ రూపొందించి జిల్లా,రాష్ట్ర స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ జిల్లా అధ్యక్షుడు హాలింపాషా, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు భరత్,పీడీఎస్‌యూ నాయకులు హరీష్,చందుపాషా, ప్రవీణ్,గజేంద్ర,శివకుమార్, తిరుమలేష్ తదితర నాయకులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# శాఖాపూర్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన

**– నమోదు ప్రక్రియను పరిశీలించిన డీసీసీ ఉపాధ్యక్షుడు చుడునాగమోని నారాయణ**



అడ్డాకుల, జూలై 10 (ప్రజా జ్యోతి )అడ్డాకుల మండల పరిధిలోని శాఖాపూర్ గ్రామంలో శుక్రవారం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ ఉపాధ్యక్షుడు చుడునాగమోని నారాయణ గ్రామంలో జరుగుతున్న ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొంటున్న సిబ్బందితో మాట్లాడి నమోదు కార్యక్రమం సజావుగా కొనసాగేందుకు అవసరమైన సూచనలు చేశారు. అలాగే ఓటర్లకు ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, కాంగ్రెస్ పార్టీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అంజనేయులు, శివకుమార్, కురుమూర్తిపల్లె చిన్న యాదవ్‌తో పాటు గ్రామ యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలి



**మహబూబ్‌నగర్, జూలై 10 (ప్రజా జ్యోతి బ్యూరో)** రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ ప్రత్యేక బస్ పాస్‌లు జారీ చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కో-కన్వీనర్ మంగళగిరి యాదగిరి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆర్టీసీ డిప్యూటీ రీజినల్ మేనేజర్ కృష్ణమూర్తికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంగళగిరి యాదగిరి మాట్లాడుతూ, జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజాసేవలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో మహిళలకు అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణ పథకం తరహాలోనే జర్నలిస్టులకు కూడా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రస్తుతం అమల్లో ఉన్న 1/3 రాయితీ విధానం జర్నలిస్టులకు ఎలాంటి ప్రయోజనం చేకూర్చడం లేదని, ఆ పేరుతో దాదాపు సగం ఛార్జీలు వసూలు చేస్తున్నారని విమర్శించారు. ఈ విధానానికి స్వస్తి పలికి జర్నలిస్టులందరికీ పూర్తిస్థాయి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని, ఆర్టీసీ యాజమాన్యాన్ని కోరారు. రాష్ట్రంలో అనేక మంది జర్నలిస్టులు సరైన వేతనాలు లేకపోయినా ప్రజాసేవలో భాగంగా వార్తల సేకరణ కోసం నిత్యం ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారని తెలిపారు. ప్రయాణ ఖర్చులు వారికి అదనపు ఆర్థిక భారంగా మారుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణలోనే కాకుండా ఇతర రాష్ట్రాలకు వెళ్లే తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో కూడా జర్నలిస్టులకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గండీటి నరసింహ, జిల్లా కార్యదర్శి మొలకలపల్లి గోపాల్ మహారాజ్, ఐపిడబ్ల్యూజే జాతీయ కమిటీ సభ్యుడు మోయజ్, జిల్లా ఉపాధ్యక్షులు కోడి సుకుమార్, ఖాజా మోయినుద్దీన్‌తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహణ



నారాయణపేట ప్రతినిధి జూలై 10 (ప్రజా జ్యోతి)జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా నేడు నారాయణపేట పట్టణంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. కె. జయచంద్ర మోహన్ ప్రారంభించారు. ఈ యొక్క ర్యాలీ =ఖూ కార్యాలయం నుండి పాత బస్టాండ్ సావర్కర్ చౌరస్తా వరకు కొనసాగింది.ఈ సందర్భంగా డా. కె. జయచంద్ర మోహన్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం ద్వారా 1 నుండి 19 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలు, యుక్తవయస్కులకు ఆల్బెండాజోల్ మాత్రలు అందించడం ద్వారా నులిపురుగుల సమస్యను నివారించవచ్చని తెలిపారు. నులిపురుగుల వల్ల రక్తహీనత, పోషకాహార లోపం, ఎదుగుదల మందగించడం, చదువులో ఏకాగ్రత తగ్గడం వంటి సమస్యలు తలెత్తే అవకాశముందని చెప్పారు.జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు మరియు జూనియర్ కళాశాలలలో అర్హులైన ప్రతి చిన్నారికి ఆల్బెండాజోల్ మాత్రలు తప్పనిసరిగా అందించేలా చర్యలు చేపట్టామని తెలిపారు. ఏ కారణం చేతనైనా ఈరోజు మాత్రలు తీసుకోలేని పిల్లలకు ప్రభుత్వం నిర్ణయించిన మాప్-అప్ దినం 20.07.2026. రోజున మాత్రలు అందజేయనున్నట్లు తెలిపారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు ప్రజలు ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించి అర్హులైన ప్రతి చిన్నారికి ఆల్బెండాజోల్ మాత్రలు వేయించేలా కృషి చేయాలని ఆయన కోరారు.ఈ అవగాహన ర్యాలీలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులు, డాక్టర్ సిద్ధప్ప డిప్యూటీ డిఎంహెచ్వో, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సాయిరాం, డాక్టర్ లక్ష్మీ కాంత్, వైద్యాధికారి డాక్టర్ తిరుపతి, ఖవీఖూ ఆఫీసు సిబ్బంది, సూపర్వైజర్స్, ాచీమీా, మరియు ఆశా కార్యకర్తలు, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

**– జూలై 13న జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: డీఎంహెచ్ఓ డా. ఏ. శ్రీనివాసులు**



మహబూబ్‌నగర్, జూలై 10 ( ప్రజా జ్యోతి బ్యూరో) ప్రపంచ జనాభా దినోత్సవం, జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మహబూబ్‌నగర్‌లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాత డీఎంహెచ్ఓ కార్యాలయం వద్ద జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి (డీఎంహెచ్ఓ) డా. ఏ. శ్రీనివాసులు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. పురవీధుల గుండా సాగిన ర్యాలీ అనంతరం బండ్లగేరి కూడలి వద్ద మానవహారం ఏర్పాటు చేసి, “బిడ్డకు బిడ్డకు మధ్య కనీసం మూడు సంవత్సరాల విరామం ఉండాలి”, “బాల్య వివాహాలను ప్రోత్సహించరాదు” అనే నినాదాలతో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డా. ఏ. శ్రీనివాసులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2026 సంవత్సరపు థీమ్ “యువత ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడం -- నేడు మరియు భవిష్యత్తు” కోసం అని పేర్కొన్నారు. తెలంగాణలో పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకుని కుటుంబ నియంత్రణ, మాతా-శిశు ఆరోగ్య సంరక్షణ, సుస్థిర అభివృద్ధిపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా జూలై 13న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నివారణకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 1--2 సంవత్సరాల పిల్లలకు అర ఆల్బెండాజోల్ మాత్ర, 2--19 సంవత్సరాల పిల్లలకు ఒక పూర్తి ఆల్బెండాజోల్ మాత్రను భోజనం అనంతరం వేయాలని సూచించారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రం, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లోని ప్రతి విద్యార్థికి ఈ మాత్రలు అందించాలని తెలిపారు. ఈ మాత్రలు వేయడం వల్ల జీర్ణాశయంలోని నులిపురుగులు నశించి పిల్లల ఆరోగ్యం, ఎదుగుదల, సర్వతోముఖ అభివృద్ధికి దోహదపడుతుందని వివరించారు.

# ఇటిక్యాల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ - -ఎస్పీ శ్రీనివాసరావు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూలై 10:**జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండల పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీటి.శ్రీనివాసరావు.శుక్రవారం వార్షిక తనిఖీల్లో భాగంగాపరిశీలించారు.స్టేషన్ రికార్డులు,సిబ్బంది యూనిఫాం టర్నౌట్, బ్యారక్స్,కేసు వాహనాలు,కిట్ ఆర్టికల్స్‌ను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు.పిర్యాదుదారుల నుంచి వచ్చే పాజిటివ్ స్పందనే పోలీస్ పనితీరుకు నిదర్శనమని,సిబ్బంది మరింత బాధ్యతతో విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. గ్రామాల్లో వీపీవో అధికారులు రౌడీషీటర్లు, అనుమానితులపై నిఘా ఉంచాలని,ప్రజలతో మమేకమై ముందస్తు సమాచారం సేకరించాలని ఆదేశి ంచారు.అలాగే ఎన్‌హెచ్-44పై ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్స్ గుర్తించి, రాత్రివేళవాహనదారులకు హెచ్చరికలు ఇవ్వాలని,విలేజ్ రోడ్ సేఫ్టీ కమి టీలు చురుకుగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. సీసీ కెమెం ాలు,సైబర్ అవగాహన,విజిబుల్ పోలీసింగ్,డయల్-100 స్పందనపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఈ తనిఖీల్లో డీఎస్పీ మొగిలయ య,అలం పూర్ సీఐ వి.ప్రదీప్ కుమార్, ఇటిక్యాల ఎస్సై రవి తదితరులు పాల్గొన్నారు.

## సజల్ సంచయ్ జన భాగిదారి ప్రతిజ్ఞ నిర్వహించిన జడ్చర్ల మున్సిపల్ అధికారులు



**జడ్చర్ల, జూలై 10 (ప్రజా జ్యోతి )**వర్షపు నీటి సంరక్షణపై ప్రజల్లో అవగా హన కల్పించేం దుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "జల్ సంచయ్ జన భాగిదారి" కార్యక్రవ ంలో భాగంగా శుక్రవాం ంం జడ్చర్ల మున్సిపల్ కార్యాలయంలో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఎం. గిరీష్ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎం. గిరీష్ మాట్లాడుతూ, వర్షపు నీరు ప్రకృతి ప్రసాదించిన అమూల్యమైన సంపద అని పేర్కొన్నారు. ప్రతి నీటి బొట్టును బాధ్యతతో సంరక్షించాలని, వర్షపు నీటి సేకరణను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని సూచించారు. భవిష్యత్ తరాలకు తాగునీటి వనరులను పరిరక్షించేందుకు ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. నీటి సంరక్షణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేలా అధికారులు, సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ లక్ష్మన్న, రెవెన్యూ అధికారి సలాం, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నాగేష్, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గల్లంతైన వ్యక్తి మృతదేహాన్ని గుర్తించి వెలికితీసిన 10వ బెటాలియన్ ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందం



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూలై 10:**వికారాబాద్ జిల్లా కొడంగల్ అగ్నిమాపక కేంద్రానికి అందిన సమాచారంతో నారాయణపేట జిల్లా కోస్గి మండలం లోధిపూర్ గ్రామ పరిధిలోని బోగుబండ చెక్‌డ్యామ్‌లో గల్లంతైన లోధిపూర్ గ్రామానికి చెందిన చిన్న శామలప్ప (42) కోసం అగ్నిమాపక శాఖ గాలింపు చర్యలు చేపట్టింది.మొదటి రోజు చీకటి పడటంతో గాలింపు చర్యలను తాత్కాలికంగా నిలిపివేశారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం 10వ బెటాలియన్ టీజీఎ స్పీ కమాండెంట్ ఎం.జయరాజు స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాన్ని సంఘటనా స్థలానికి పంపించారు.ఎస్‌డీఆర్‌ఎఫ్ ఇన్‌చార్జి శ్రీనివాస్ ఆధ్వ ర్యం లో బృందం అత్యంత చాకచక్యంగా గాలింపు చర్యలు నిర్వహిం చి,చెక్‌డ్యామ్‌లో గల్లంతైన చిన్న శామలప్ప మృతదేహాన్ని గుర్తించి సురక్షితంగా వెలికితీసి సంబంధిత అధికారులకు అప్పగించింది.ఈ సందర్భంగా ఎస్‌డీఆర్ఎ ఫ్ బృందం చూపిన సమయస్ఫూర్తి, ధైర్యసాహసాలు మరియు వృత్తి నైపుణ్యాన్ని 10వ బెటాలియన్ కమాండెంట్ ఎం. జయరాజు అభినందించారు.అలాగే సహాయక చర్యల్లో పాల్గొన్న ఎస్‌డీఆర్‌ఎఫ్ ఇన్‌చార్జి శ్రీనివాస్‌తో పాటు మొత్తం బృందాన్ని పలువురు అధికారులు ప్రశంసించారు.

# సీసీటీఎన్ఎస్ నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు..

- పెండింగ్ కేసులను వేగంగా పూర్తి చేయాలి
- మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి
- జిల్లా ఎస్పీ డి. జానకి





**మహబూబ్‌నగర్, జూలై 10 (ప్రజా జ్యోతి బ్యూరో)** జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కేసులను వేగంగా పూర్తి చేసి బాధితులకు సత్వర న్యాయం అందించాలని, సీసీటీఎన్ఎస్ నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా అన్ని రికార్డులను సకాలంలో ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని జిల్లా ఎస్పీ దరావత్ జానకి పోలీసు అధికారులను ఆదేశించారుశుక్రవారం మ హ బూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో ఆమె అధ్యక్షతన నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో జిల్లాలోని పోలీసు అధికారులు, అన్ని పోలీస్ స్టేషన్ల సీసీటీఎన్ ఎస్ ఆపరేటర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిని సమీక్షించిన ఎస్పీ, ఎక్కువ కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రాధాన్యతగా తీసుకుని దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించారు. చట్టపరమైన అన్ని ప్రక్రియలను సకాలంలో పూర్తి చేసి, నిరంతర పర్యవేక్షణతో కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం అందేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.సీసీట ీఎన్ఎస్ నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వ ించాలని, ప్రతి కేసుకు సంబంధించిన వివరాలు, రికార్డులను నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఎప్పటికప్పుడు నవీకరించాలని ఆదేశించారు.జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక ప్రాధాన ్యత ఇవ్వాలని, ఎన్‌డీపీఎస్ చట్టం కింద మాద కద్రవ్యాల విక్రయం, రవాణా, నిల్వ, వినియోగానికి పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు.అదేవిధంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టడంతో పాటు ప్రజల్లో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరితగతిన గుర్తించి అరెస్టు చేసి దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, సైబర్ నేరాలపై ప్రజల్లో నిరంతర అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే దొంగతనాలు, ఇతర నేరాలను అరికట్టేందుకు గ్రామాలు, మండలాలు, పట్టణాల్లోని ప్రధాన కూడళ్లు, వీధుల్లో ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో విస్తృతంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో ప్రతి పోలీసు సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను సానుభూతితో విని చట్టబద్ధంగా త్వరితగతిన న్యాయం అందేలా కృషి చేయాలని జిల్లా ఎస్పీ జానకి సూచించారు.ఈ సమావేశంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, సైబర్ క్రైమ్ డీఎస్పీ గిరికుమార్, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య, రూరల్ సీఐ గాంధీ నాయక్, జడ్చర్ల టౌన్ ఇన్‌స్పెక్టర్ కమలాకర్, జడ్చర్ల రూరల్ సీఐ మహేష్, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ నర్సింలు, ఐటీ సెల్ ఎస్ఐ రవి, అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై కలెక్టరేట్ ముట్టడి

- ఇండ్లు,స్థలాలు,హెల్త్ కార్డులు ఇవ్వాలని టి డబ్ల్యూ జే ఎఫ్ డిమాండ్




**నాగర్ కర్నూల్ జులై 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జర్నలిస్టుల దీర్ఘకాల సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 13న సోమవారంనాగర్‌కర్నూల్ కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని తెలం గాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ుటిజేఫ్- జిల్లా కమిటీ పిలుపునిచ్చింది.ఈ నెల 4వ తేదీనహై దరాబాద్‌లో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో తీస ుకున్న డిమాండ్లను వెంటనే అమలు చేయాలని కోరుతూ ఈ ముట్టడి చేపడుతున్నట్లు టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఏ.పరిపూర్ణం, ప్రధాన కార్య దర్శి పి.వెంకటస్వామి సంయుక్త ప్రకటనలో తెలిపా రు. జిల్లా,తాలూకా,మండల కమిటీలకు చెందిన ప్రతి జర్నలిస్టు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రవ ాన్ని విజయవంతం చేయాలని కోరారు.సోమవారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ వద్దకు రావాలని వారు విజ్ఞప్తి చేశారు.తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రధాన డిమాండ్లు1.గృహ సమస్య. 90% మంది జర్నలిస్టులకు సొంత ఇండ్లు లేవు.అద్దెలు భరించలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టుు ్నారు.అర్హులైన ప్రతి జర్నలిస్టుకు వెంటనే ఇండ్లు,ఇళ్ల స్థలాలు కేటాయించాలి.2.హెల్త్ కాం ్డులు..బీమా. ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో అక్రిడిటేషన్ హెల్త్ కార్డులు మంజూరు చేసి ఆరోగ్య భద్రత కల్పించాలి .ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వమే 10 లక్షల ఇన్సూరెన్స్ కవరేజీ ఇవ్వాలి.3.గౌరవ వేతనం. ప్రింట్, ఎల క్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు ఫిక్స్‌డ్ జీతాలు లేవు.అందరికీ నెలకు 10,000 రూపాయల గౌరవ వేతనం ఇవ్వాలి.4.రక్షణ చట్టం పీఎఫ్,ఈ ఎస్ఐ. వార్తలు రాసినందుకు జర్నలిస్టులపై బెదిరింపులు, దాడులు జరుగుతున్నాయి. వారి రక్షణ కోసం ప్రత్యేక చట్టం ఏర్పాటు చేయాలి. 24/7 డ్యూటీ చేస్తున్నం దున పిఎఫ్,ఈ ఎస్ ఐ సౌకర్యాలు కల్పించాలి ప్రభుత్వాలు గతంలో ఇచ్చిన హామీలను అమ లు చేయకపోవడంతోనే ఈ ముట్టడి చేపడుతు న్నామని నేతలు తెలిపారు.జర్నలిస్టుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరిస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా జర్నలిస్టులు సేవలు అందిస్తున్నారని వారు గుర్తు చేశారు.

# కెసిఆర్ సీఎంకావాలనితెలంగాణ భవన్‌కుపాదయాత్ర



**నారాయణపేట ప్రతినిధి, జూలై 10 (ప్రజా జ్యోతి)**కెసిఆర్ వీరాభిమాని తెలంగాణ భవన్ వరకు కెసిఆర్ వీరాభిమాని వాహిద్ పాదయాత్రను చేపట ్టారు. నారాయణపేట మండల పరిధిలోని జ ాజాం ూర్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలని టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త వహీద్ కోరుతూ శుక్రవారం తెలంగాణ భవన్ వరకు పాదయాత్ర కు మాజీ జెడ్పిటిసి అంజలి రాములు టిఆర్ఎస్ పార్టీ పట్టణ నాయకులు చెన్నారెడ్డి సుదర్శన్ రెడ్డిలు జండా ఊపి యాత్రను ప్రారంభించారు. వీరాభిమాని వాహిద్ చేపట్టిన పాదయాత్రకు ఆయా గ్రామాల్లో పార్టీ శ్రేణులు బ్రహ్మరథం పట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాదులోని తెలంగాణ భవన్ వరకు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త వాహీద్ పాదయాత్ర చేపట్టడం మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి ఆశీస్సులతో ఈ యాత్ర కొనసాగుతుందని పేర్కొన్నా రు.టిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రం ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందే విధంగా ఉండేవని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలతో పాటు రైతులు రోడ్లపైకి వచ్చి తమ నిరసన కార్యక్రమాలు చేపడుతూ సంక్షేమ పథకాలతో పాటు రైతుల పంట పొలాలకు కనీస మద్దతు ధర ఇవ్వడంలో కూడా విఫలమైందని వారు పేర్కొన్నారు. రైతుల రుణమాఫీని అరకొరగా చేపట్టడంతో రైతులు నిరాశలో ఉన్నారన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ముఖ్యమంత్రి ఉన్న హయాంలో ఆయన చేపట్టిన ఎన్నో సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందే అని గుర్తు చేశారు.రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి కెసిఆర్ ని ముఖ్యమంత్రి కావాలని టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త వహీద్ పాదయాత్ర చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు లక్ష్మణ్ వెంకటప్ప రాఘవేందర్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# అప్రకటిత విద్యుత్ కోతలు సహించం

**-ప్రజా రవాణా సేవలు మెరుగుపడాలి:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**- మంత్రుల పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి**



**గద్వాల జూలై 10(ప్రజా జ్యోతి ప్రతినిధి):**జిల్లాలో నూతనంగా నిర్మించిన విద్యుత్ ఉపకేంద్రాల ప్రారంభోత్స వానికి ఈ నెల 14న ఉప ముఖ్యమంత్రి,విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క,హామ్ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమానికి ఈ నెల 13న రహదారులు--భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లాకు రానున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు.శుక్రవారం తన ఛాంబర్‌లో విద్యుత్, ఆర్అండ్‌బీ,ఆర్టీసీ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడాం ం.మంత్రుల పర్యటనకు సంబంధించిన వేదికల అలంకరణ,భద్రత,ఇతర ఏర్పాట్లను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. వర్షాకాలం, ఈదురుగాలుల నేపథ్యంలో జిల్లాలో ఎక్కడా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అప్రకటిత విద్యుత్ కోతలు విధించినట్లయితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రహదారి భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ప్రమాదాలకు గురయ్యే బ్లాక్‌స్పాట్‌లను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని ఆర్అండ్‌బీ అధికారులకు సూచించారు.జిల్లాలోని మారుమూల ప్రాంతాలకు సైతం ప్రజా రవాణా సౌకర్యాలు మెరుగుపడేలా వివిధ ప్రాంతాల మధ్య అనుసంధానాన్ని పెంచుతూ కొత్త బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా గట్టు మండలం నుంచి అలంపూర్ వరకు ప్రజల అవసరాలకు అనుగుణంగా బస్సు సర్వీసులు నడిపేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు విద్యాభ్యాసం కోసం వెళ్లే విద్యార్థుల సౌకర్యార్థం ఉదయం,సాయంత్రం వేళల్లో సరిపడా బస్సు సర్వీసులు నడపాలని ఆర్టీసీ



అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్అండ్‌బీ ఈఈ ప్రగతి,డీఈ భాస్కర్, విద్యుత్ శాఖ ఇన్‌చార్జి ఎస్ఈ నాగరాజు,డీఈ రవిప్రసాద్,గద్వాల డిపో మేనేజర్ శ్రీధర్,అసిస్టెంట్ మేనేజర్ బాలసరస్వతి,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మాచారం శ్రీమంతుడు... జలంధర్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు

**– రోగులు, వృద్ధులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్ల పంపిణీ**

**నాగర్ కర్నూల్ జులై 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రియల్ శ్రీమంతుడు, అనూష ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత అండపల్లి జలంధర్ రెడ్డి జన్మదిన వేడుకలను అమ్రాబాద్ మండలం, మాచారం గ్రామంలో గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదినోత్సవ వేడుకలు సందర్భంగా గ్రామస్తులు జలంధర్ రెడ్డిని భారీ గజమాలతో సత్కరించి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు గ్రామ యువకులు తెలిపారు. అదేవిధంగా మాచారం గ్రామంలో జన్మదినాన్ని పురస్కరించుకొని గ్రామంలో మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అదేవిధంగా అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ సౌజన్యంతో నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేయడంతో పాటు, బోల్గేట్‌పల్లి గ్రామ సమీపంలోని లేనిటీ ఫౌండేషన్ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను అందజేశారు. సమాజ సేవే నిజమైన పుట్టినరోజు వేడుకల అందజేశారుఉద్దేశమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. అనుష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత అండపల్లి జలంధర్ రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా లేనేటి ఫౌండేషన్ లో వృద్ధులకు పండ్లు పంపిణీతో పాటు సహాయ సహకారాలు అందజేయడం అభినందనీయమని లేనేటి ఫౌండేషన్అనుష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత అండపల్లి జలంధర్




రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా లేనేటి ఫౌండేషన్ లో వృద్ధులకు పండ్లు పంపిణీతో పాటు సహాయ సహకారాలు అందజేయడం అభినందనీయమని లేనేటి ఫౌండేషన్ అబ్దుల్ ఖదీర్ స్పష్టం చేశారు.రేనయ్య పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కోరే రేణయ్య, రాంచందర్, దొడ్ల అంజి యాదవ్, జగన్, ఖాసీం, రామాంజనేయులు, వెంకటేష్, పర్వతాలు, శ్రీను తదితర గ్రామస్తులు పాల్గొని జలంధర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# అక్రమ మద్యం విక్రయాలపై ఉక్కుపాదం

**– అనుమతి లేకుండా విక్రయిస్తే కేసులు, జరిమానాలు, జైలు శిక్ష తప్పదు: ఎక్సైజ్ శాఖ హెచ్చరిక**

**మహబూబ్‌నగర్, జూలై 10 (ప్రజా జ్యోతి బ్యూరో)** మహబూబ్‌నగర్ జిల్లా ఎక్సైజ్ శాఖ అక్రమ మద్యం విక్రయాలపై ఉక్కుపాదం మోపింది. అనుమతి లేకుండా మద్యం విక్రయాలు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు.శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో, ఎక్సైజ్ చట్టానికి విరుద్ధంగా బెల్ట్ షాపులు, అనధికార కేంద్రాల్లో మద్యం విక్రయాలు నిర్వహించే వారిపై కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీ ఐ ఎన్.వీరారెడ్డి పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు, జైలు శిక్షలు కూడా విధించే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ప్రజలు అక్రమ మద్యం విక్రయాల గురించి సమాచారం ఉంటే ఎక్సైజ్ శాఖకు వెంటనే తెలియజేయాలని కోరారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచు తామని తెలిపారు. సమాచారం అందించేందుకు 8712658872, 8712658861, 8712658859 నంబర్లను సంప్రదించాలని సూచించారు. అక్రమ మద్యం విక్రయాలను అరికట్టేందుకు ప్రజలు సహకరించాలని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని మహబూబ్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో



ఎస్ ఐ సుష్మ కసిరెడ్డి, నిరంజన్ గౌడ్, ఖదీర్ గోవింద్ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి అర్హుడూ ఓటరు వివరాలు పరిశీలించాలి

**- ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహనతో పాటు బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి**

**-మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి**




**అడ్డాకుల, జూలై 10 (ప్రజా జ్యోతి )**మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలోని అడ్డాకుల మండలం తిమ్మాయపల్లి తండాలో శుక్రవారం తిమ్మాయపల్లి, తిమ్మాయపల్లి తండా, కాటవరం గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ ఇన్‌చార్జ్‌లతో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం, కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్), పార్టీ సంస్థాగత నిర్మాణం తదితర అంశాలపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి అర్హుడైన పౌరుడు తన ఓటరు వివరాలను తప్పనిసరిగా పరిశీలించి, అవసరమైన సవరణలు చేయించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరునికి అత్యంత విలువైన హక్కు అని, ఆ హక్కును సక్రమంగా వినియోగించుకోవాలంటే ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు సరైన వివరాలతో ఉండటం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఓటరు జాబితా పరిశుభ్రంగా, పారదర్శకంగా ఉండటమే బలమైన ప్రజాస్వామ్యానికి పునాదని, ప్రతి పౌరుడు ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగస్వామి కావడం ద్వారా తన ఓటు హక్కును పరిరక్షించుకోవచ్చని తెలిపారు.ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, అర్హులైన వారందరూ తమ ఓటరు వివరాలను పరిశీలించి అవసరమైన మార్పులు, చేర్పులు చేయించుకునేలా పార్టీ శ్రేణులు చొరవ చూపాలని ఆల వెంకటేశ్వర్ రెడ్డి సూచించారు. అలాగే బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో మరింత వేగవంతం చేసి పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహణ



**చిన్నంబావి,జూలై 10 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి మండలం గూడెం గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన ఫ్రైడే--డ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొత్త వెంకట్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి విక్రమ్ యాదవ్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు,అంగన్‌వాడీ సిబ్బంది కలిసి గ్రామంలో పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.వర్షాకాలంలో ఇంటి పరిసరాల్లో, పాత టైర్లు, డ్రమ్‌లు, నీటి పాత్రలు, గుంతల్లో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. నిల్వ నీటిలో లార్వా పెరిగి దోమలు ఉత్పత్తి అవుతాయని, వాటి వల్ల డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, కలరా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని వివరించారు. ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, అవసరమైన చోట్ల బ్లీచింగ్ పౌడర్. చల్లడం ద్వారా దోమల వ్యాప్తిని నివారించవచ్చని తెలిపారు. రాబోయే రోజుల్లో వర్షాలు అధికంగా కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శోభ, అంగన్‌వాడీ టీచర్ పార్వతమ్మ, ఆశా వర్కర్లు యశోదాబాయి, రామచంద్రమ్మ, వార్డు సభ్యురాలు ఈశ్వరమ్మ, గ్రామస్తులు సతీష్ యాదవ్, మర్కం శాంతయ్య, మద్దూరు పెద్దనాగుశేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ : జులై 10 (ప్రజా జ్యోతి)**తెల్కపల్లి మండల పరిధిలోని బొప్పె లి గ్రామానికి చెందిన ఆలా ్వల బాలచంద్రయ్య ఇటీవ ల జరిగిన రోడ్డు ప్రమాద ంలో తీవ్రంగా గాయపడగా కాలును తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడింది విషయ ం తెలుసుకున్న ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి శుక్రవారం బాధితుడి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునికుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఆందోళనచెందవద్దని,అవసరమైన వైద్య సహాయాన్ని,ప్రభుత్వ పరంగా అందాల్సిన సహకారం కోసంతనవంతు కృషి చేస్తానని త్వరగా కోలుకుని సాధారణ జీవితంలోకి తిరిగిరావాలని కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలన్నారు.

## ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

– ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన పరీక్షలు, సాధారణ ప్రసవాలు పెంచాలి: డీఎంహెచ్ఓ డా. ఏ. శ్రీనివాసులు



**మహబూబ్‌నగర్, జూలై 10 (ప్రజా జ్యోతి బ్యూరో)** జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన పరీక్షలను సక్రమంగా నిర్వహించి, సరైన చికిత్సలు అందించేలా అధికారులు, సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డా. ఏ. శ్రీనివాసులు ఆదేశించారు. శుక్రవారం పాత డీఎంహెచ్ఓ కార్యాలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ల్యాబ్ టెక్నీషియన్లు, ఆశా నోడల్ సూపర్‌వైజర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఆశా కార్యకర్తలు సమర్థవంతంగా పనిచేసేలా నోడల్ సూపర్‌వైజర్లు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. శశికాంత్, డా. పులి విద్య, సీహెచ్‌వో వరమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్లు హన్మంతు, సీతారామ్, ఆశా నోడల్ సూపర్‌వైజర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మహబూబ్‌నగర్, జూలై 10 ( ప్రజా జ్యోతి బ్యూరో )** నగరంలోని 11వ డివిజన్ రాజీవ్ గృహకల్ప కాలనీలో డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం కాలనీ ప్రజలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ పెద్దలు మాట్లాడుతూ డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఏడాది ఇదే ఉత్సాహంతో ఆయన జన్మదిన వేడుకలను నిర్వహించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన కాలనీ ప్రజలకు, పార్టీ ముఖ్య కార్యకర్తలకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రయ్య, మహ్మద్ ఆబిద్, మహ్మద్ షరీఫ్, కృష్ణచారి, సూర్యనారాయణ, మనోహర్, కే. మల్లేష్, ఎండి వజిత్, ఎండి మాసూమ్, జావిద్, చంద్రయ్య, రమేష్, జయమ్మ, సత్యమ్మ, అలివేలు, నరసుబాయి, రాధాతో పాటు పలువురు కాలనీ వాసులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా అధికారుల చొరవతో ట్రై సైకిళ్ల పంపిణీ

– దివ్యాంగుల సమస్యలపై స్పందించిన అధికారులు





**నారాయణపేట ప్రతినిధి జూలై 10 (ప్రజా జ్యోతి)**నారాయణపేట జిల్లా,దామరగిద్ద మండలంలోని అన్నాసాగర్ గ్రామంలో దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి అధికారులు స్పందించారు. గ్రామ 5వ వార్డు సభ్యుడు వడ్ల పరబ్రహ్మం దివ్యాంగ విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు పడుతున్న ఇబ్బందులు, అలాగే నడవడానికి ఇబ్బంది పడుతున్న ఓ దివ్యాంగ వృద్ధుడి సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యలపై స్పందించిన జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి రాజేందర్ గౌడ్, క్షేత్ర స్థాయి అధికారి సాయి ప్రత్యేక చొరవ చూపారు. అధికారుల సహకారంతో శుక్రవారం అన్నాసాగర్ గ్రామానికి చెందిన దివ్యాంగ విద్యార్థిని, ఓ దివ్యాంగ వృద్ధుడికి ట్రై సైకిళ్లను అందజేశారు. ట్రై సైకిళ్లు అందడంతో లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందం వ్యక్తమైంది. తమ సమస్యలను గుర్తించి పరిష్కరించిన అధికారులకు, అలాగే చొరవ తీసుకున్న వార్డు మెంబర్ వడ్ల పరబ్రహ్మంకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మోహన్ రాజ్, రమేష్ , యాదయ్య, హన్మప్ప , నరేష్ వృద్ధ ఆశ్రమం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి

– అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



000

మహబూబ్‌నగర్, జూలై 10 (ప్రజా జ్యోతి బ్యూరో): మహబూబ్‌నగర్ కలెక్టర్ కార్యాలయంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల కోసం రెండు రోజులపాటు నిర్వహించిన సమగ్ర శిక్షణ కార్యక్రమం శుక్రవారం విజయవంతంగా ముగిసింది. గ్రామ పంచాయతీల సమర్థవంతమైన పాలన, పరిశుభ్రత, అభివృద్ధి ప్రణాళికల అమలుపై ఈ శిక్షణలో విస్తృతంగా అవగాహన కల్పించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన రెండో రోజు శిక్షణ కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అడ్డాకల్, రాజాపూర్, జడ్చర్ల, చిన్నచింతకుంట, దేవరకద్ర, కోయిలకొండ, గండీడ్, మహమ్మదాబాద్ మండలాలకు చెందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీవోలు, ఎంపీడీవోలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి కోసం సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో, ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ముఖ్యంగా వర్షాకాలంలో చెత్త సేకరణ, డ్రైనేజీల నిర్వహణను నిర్లక్ష్యం చేయకుండా సక్రమంగా చేపట్టాలని ఆదేశించారు. డెంగ్యూ, డయేరియా, వైరల్ జ్వరాలు వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండి నివారణ చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రజల్లో కూడా పరిశుభ్రతపై అవగాహన కల్పించి, గ్రామాలను ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ఇన్‌చార్జి, డీపీఓ వెంకట్ రెడ్డి, డీఆర్‌డీఓ నరసింహులు, మాస్టర్ ట్రైనర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు కలిగిన ప్రతిఒక్కరు ఎస్ఐఆర్ సద్వినియోగం చేసుకోవాలి

– కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్...



**కల్వకుర్తి, జులై 10 (ప్రజా జ్యోతి):**ఓటు హక్కు కలిగిన ప్రతిఒక్కరు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ కోరారు. శుక్రవారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 9వ,10వ,22వ, వార్డుల్లో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ సవరణ జాబితా ఎస్ఐఆర్ కార్యక్రమాలను కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్,లు స్థానిక వార్డు కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు. అనంతరం కల్వకుర్తి మున్సిపాలిటీకి చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్,లు పంపిణీ చేశారు. అదేవిధంగా వారు 10వ వార్డులో స్థానిక వార్డు కౌన్సిలర్ షేక్ ఏజాస్,తో కలిసి ఇందిరమ్మ లబ్ధిదారి ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చీమ్ముల శ్రీకాంత్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు పుస్తకాల రాహుల్,మున్సిపాలిటీ కౌన్సిలర్లు చిత్తారీ ఎల్లమ్మ శ్రీనివాసులు,షేక్ ఏజాస్, కొల్లోజు రాజేష్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ యాహియఖాన్,నాయకులు చంద్రకాంత్ రెడ్డి,గణేష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సాంకేతికతతో ఎప్పటికప్పుడు అప్‌డేట్ కావాలి

– విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బోధన సాగించాలి: జిల్లా విద్యాశాఖాధికారి డా. ఐ. విజయకుమారి



**మహబూబ్‌నగర్, జూలై 10 (ప్రజా జ్యోతి బ్యూరో)** విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు తమ పరిజ్ఞానాన్ని, సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ విద్యార్థులకు పాఠ్యాంశాలను సులభంగా అర్థమయ్యే విధంగా బోధించాలని జిల్లా విద్యాశాఖాధికారి డా. ఐ. విజయకుమారి సూచించారు. ఇంటిగ్రేటెడ్ ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మహబూబ్‌నగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రాంనగర్‌లో నిర్వహిస్తున్న ఫిజికల్ సైన్స్ శిక్షణ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్రం పీజీ గ్రేడింగ్‌లో పది స్థానాలు ముందంజలో నిలవడం అభినందనీయమని, ఈ విజయాన్ని ముఖ్యమంత్రి అభినందించడం ఉపాధ్యాయ లోకానికి మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని ఆమె పేర్కొన్నారు. శిక్షణలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. అదేవిధంగా నాస్ పరీక్షల ఫలితాలను ఇప్పటి నుంచే విశ్లేషించి, విద్యార్థుల్లో తరగతి స్థాయికి అవసరమైన కనీస అభ్యాస సామర్థ్యాలు పెంపొందేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని తెలిపారు. నాణ్యమైన బోధన ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాను విద్యా రంగంలో రాష్ట్రంలో ముందంజలో నిలపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి దుంకుడు శ్రీనివాస్, కోర్సు డైరెక్టర్ అంజలీదేవి, డీఆర్పీలు సుమన్, మహారాజ్, వెంకటస్వామి, బాలంరాజు, మహమ్మద్ ఆఫీస్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాల పరిరక్షణకు ప్రజలందరూ భాగస్వాములు కావాలి

– మున్సిపల్ కమిషనర్ ఎస్.అశోక్ రెడ్డి

– ప్రతి ఇంటిలో రేయిన్ వాటర్ హార్వెస్టింగ్ ఏర్పాటు చేయాలి




వడ్డేపల్లి జూలై 10(ప్రజా జ్యోతి):భూగర్భ జలాల పరిరక్షణే లక్ష్యంగా వడ్డేపల్లి పురపాలక సంఘ కార్యాలయంలో శుక్రవారం రేయిన్ వాటర్ హార్వెస్టింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ ఎస్.అశోక్ రెడ్డి హాజరై మున్సిపల్ సిబ్బంది,ప్రజలతో కలిసి రేయిన్ వాటర్ హార్వెస్టింగ్‌పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ,వర్షపు నీటిని వృథా కాకుండా భూమిలోకి ఇంకించడమే రేయిన్ వాటర్ హార్వెస్టింగ్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రస్తుతం భూగర్భ జలాల మట్టం వేగంగా పడిపోతున్న నేపథ్యంలో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం వర్షపు నీటి సంరక్షణేనని పేర్కొన్నారు. ప్రతి ఇల్లు,ప్రభుత్వ కార్యాలయం,పాఠశాల,కళాశాల,వాణిజ్య సముదాయాల్లో తప్పనిసరిగా రేయిన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్‌లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నేడు తీసుకునే చిన్న చర్యే భవిష్యత్ తరాలకు తాగునీటి భద్రతను కల్పిస్తుందని,ప్రతి పౌరుడు దీనిని సామాజిక బాధ్యతగా భావించి అమలు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం హాజరైన వారందరూ"వర్షపు నీటిని సంరక్షిద్దాం-భూగర్భ జలాలను పెంపొందిద్దాం. ప్రతి ఇంటిలో రేయిన్ వాటర్ హార్వెస్టింగ్‌ను అమలు చేద్దాం"అంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ అధికారులు,సిబ్బంది,రెవెన్యూ సిబ్బంది,అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించి

**-జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**

నాగర్ కర్నూల్ : జులై 10(ప్రజా జ్యోతి)ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పేద,గ్రామీణ, సామాజికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ దాగి ఉంటుందని,ఆ ప్రతిభను వెలికితీసి వారిని ఉన్నత స్థానాలకు చేర్చే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలోరాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్,కొల్లాపూర్ డివిజన్లకు సంబంధించిన భౌతిక రసాయనశాస్త్ర ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన మూడు రోజుల ఐటీసీ లెవల్ 3 శిక్షణ ముగింపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి కేవలం ఉద్యోగం కాదని మాజ భవిష్యత్తును తీర్చిదిద్దే పవిత్రమైన బాధ్యత అని ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగం పొందడం ప్రతి ఒక్కరికీ గర్వకారణమే అయినప్పటికీ,తాము బోధించిన విద్యార్థులు ఉన్నతచదువులు అభ్యసించి ,మంచి ఉద్యోగాలు సాధించి,సమాజంలో ఆదర్శప్రాయవ్యక్తులుగా ఎదిగి చూసే ఆనందం,ఆత్మసంతృప్తి మరెక్కడా లభించదని అలాంటి సంతృప్తిని ప్రతి ఉపాధ్యాయుడు సేవా కాలంలో అనుభవించాలని ఆకాంక్షించారు.తన తండ్రి ప్రభుత్వ ఉపాధ్యాయుడే అని,ఆ యన ఉపాధ్యాయుల ఎదుగుదలకు ఆయన అనుభవించిన సంతృప్తిని చిన్నప్పటి నుంచి గమనించి నట్లు జిల్లా కలెక్టర్ తెలిపా రు.ఉపాధ్యాయుల ంటే తనకు ఎనలేని గౌరమని,ప్రభుత్వ పాఠశా లలకు వచ్చే విద్యార్థులు ఎన్నో సామాజిక ,ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ విద్యను అభ్యసిస్తున్నారని,అలాంటి పిల్లలకుపాఠ్యపుస్తకాల పరిజ్ఞాన ం,జీవన నైపుణ్యాలు, శాస్త్రీయ దృక్పథం,సృజనాత్మక ఆలోచన,సమస్యలను విశ్లేషించి సామర్థ్యాన్ని పెంపొ ందించే విధంగా బోధన సాగించాలన్నారు. అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశాల ున్నాయని కలెక్టర్ తెలిపారు.నేటి డిజిటల్ యుగంలో సమాచార సాంకేతిక పరిజ్ఞానం విద్యారంగంలో కీలక పాత్ర పోషిస్తోందని,మూడు రోజుల పాటు ఐసీటీ లెవెల్ 3 ద్వారా శిక్షణ ద్వారా నేర్చుకున్న ఆధునిక బోధనా విధానాలను ప్రతి ఉపాధ్యాయుడు తప్పక తరగతిగదిలో అమలు చేయాలని,స్మార్ట్ టీవీలు ,డిజిట ల్ కంటెంట్,ఆన్‌లైన్ విద్యావనరు లు,ఇంటరాక్టివ్ బోధనా పద్ధతులను వినియోగించడంతో విద్యార్థుల్లో అభ్యాసంపై ఆసక్తి పెంపొంది క్లిష్టమైన అంశాలను సులభంగా అర్థమయ్యేలా బోధించవచ్చని,ఉపాధ్యాయులు నిరంతరం తమ జ్ఞానాన్ని నవీకరించుకుంటూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలనిశిక్షణ కార్యక్రమాలను కేవలం హాజరు కోసమేకాక బోధన నైపుణ్యాలను మెరుగు పరుచుకునే అవకాశంగా భావించాలని సూచిం చారు.మూడు రోజుల శిక్షణలో భౌతిక రసాయన శాస్త్ర లో నేర్చుకున్న ప్రతిఅంశాన్ని పాఠశాల యందు ఆచరణ లోపెట్టి విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ శిక్షణ తరగతుల్లో జిల్లా విద్యాధికారి రమేష్‌కుమార్,ప్రధానోపాధ్యాయురాలులత,నాగర్‌కర్నూల్,కొల్లాపూర్ డివిజన్ల భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యా యులు,ఆర్ పి లు ప్రేమ్ రాజ్, శివకుమార్ ,ఖలీలుల్లా,సూర్యచైతన్య ఉన్నారు.



# డ్రగ్స్ నిర్మూలనకు చర్యలు: టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు

**- మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీసు జాగిలంతో ఆకస్మిక తనిఖీలు**

**- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు**

**నారాయణపేట ప్రతినిధి జూలై 10 (ప్రజా జ్యోతి)**నారాయణపేట జిల్లా కేంద్రంలో మత్తు పదార్థాల నిర్మూలన కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో నార్కోటిక్స్ స్నైపర్ పోలీసు జాగిలం "విక్కి" సహాయంతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు. బస్ స్టాండ్ పరిసర ప్రాంతాలు, పాన్ షాపులు, కొరియర్ షాప్స్ లలో ఎరువుల దుకాణాలు అనుమానాస్పద ప్రదేశాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టామని తెలిపారు.మత్తు పదార్థాల రవాణా, నిల్వ, విక్రయాలు మరియు వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు జిల్లా పోలీసులు పకడ్బందీ చర్యలు చేపడుతున్నారని ఎస్ఐ పేర్కొన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు సమాజాన్ని నాశనం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజలు ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను వినియోగిస్తున్నా, విక్రయిస్తున్నా, రవాణా చేస్తున్నా వెంటనే



టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా డయల్-100కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఈ తనిఖీల్లో నార్కోటిక్స్ స్నైపర్ డాగ్ విక్కి, డాగ్ హ్యాండ్లర్ పీసీ పరమేశ్, హెడ్ కానిస్టేబుల్ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కడ మండలాల అభివృద్ధి పనులపై సమీక్షించిన కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి జూలై 10 (ప్రజా జ్యోతి)**నారాయణ పేట జిల్లా కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని నాలుగు మద్దూరు, కొత్తపల్లి, గుండుమల్, కోస్గి మండలాలలో కొనసాగే అభివృద్ధి పనులతో పాటు జిల్లాలోని ఇతర మండలాలలో అమలు చేస్తున్న కార్యక్రమాలను కూడా కొనసాగించేందుకు ప్రణాళిక ను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక సూచించారు. ప్రస్తుతం ఆయా మండలాల్లో జరుగుతున్న అభివృద్ధి తో పాటు ఇంకా ఏం చేస్తే బాగుంటుంది? ఎన్ని నిధులు అవసరం? అనే ఇన్నోవేటివ్ ఆలోచనలతో డాక్యుమెంటరీ తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జిల్లా అధికారులతో కడ పరిధిలోని మండలాలతో పాటు జిల్లాలోని మిగతా అన్ని మండలాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, అమలు అవుతున్న స్కీములు, ఇంకా ఒక్కో శాఖ ఏ రంగా ఏం చేయాలి ?.ఎన్ని నిధులు వ్యయం అవుతుంది, సీ ఎస్ ఆర్ నిధులతో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలి?. అనే అంశాల పై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీ ఆర్ వో రాజేశ్వరి, డిప్యూటీ కలెక్టర్ ఫణి కుమార్, జెడ్పీ సీ ఈ వో శ్రీనివాస్ రావు, డిఆర్డిఓ వెంకట్ రాములు, సీపీఓ కాగా వాహెన్, డీ ఏ వో సక్రియ నాయక్, హార్టికల్చర్ అధికారి సాయిబాబా, డీ ఎం అండ్ హెచ్ ఓ జయ చంద్రమోహన్, హౌసింగ్ పీడీ శంకర్ నాయక్, డీ ఈ ఓ గోవింద రాజులు, విద్యుత్ శాఖ ఎస్. ఈ నవీన్, ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ అబ్దుల్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.



## 33 కేవీ లైన్ నిర్వహణ పనులతో నేడు నాలుగు గంటల విద్యుత్ అంతరాయం

**గండీడ్, జూలై (ప్రజాజ్యోతి):** గండీడ్ మండల పరిధిలోని 33 కేవీ సాల్కర్‌పేట్, వెన్నచేడ్ సబ్‌స్టేషన్ల పరిధిలో శనివారం (జూలై 11) నిర్వహణ పనులు చేపట్టనున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు గండీడ్ మండల విద్యుత్ శాఖ ఏఈ తెలిపారు.మధ్యాహ్నం 2:00 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల వరకు 33 కేవీ లైన్ మెయింటెనెన్స్ పనులు చేపట్టనున్నందున సంబంధిత సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో వినియోగదారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుని విద్యుత్ అంతరాయాన్ని దృష్టిలో ఉంచుకుని సహకరించాలని, నిర్వహణ పనులు పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని గండీడ్ మండల ఏఈ ప్రజలకు విజ్ఞప్తి చేశారు

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదల సొంతింటి కల సాకారం

-ఒకే రోజు 9 ఇందిరమ్మ గృహ ప్రవేశాలు

-ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ : జులై 10 (ప్రజా జ్యోతి)**నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని తెల్కపల్లి మండలం వట్టిపల్లి గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు.అనంతరం గ్రామంలో 9 ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలలో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపి నూతన గృహాల్లోకి అడుగుపెట్టిన కుటుంబాలకు అభినందనలు తెలుపుతూ పేదల సొంత ఇంటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని,అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,ప్రజల విశ్వాసానికి అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తామని ఎమ్మెల్యే అన్నారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్‌మణారావు,సర్పంచ్ విష్ణువర్ధన్ రావు,మండలఅధ్యక్షులు బండ పర్వతాలు,వెంకటయ్య గౌడ్,మాజీ సింగల్ విండో వైస్ చైర్మన్ యాదయ్య,మాజీ ఎంపీటీసీ ఉమాదేవి కుమార్,మాజీ ఉప సర్పంచ్ నర్సింహ,ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బొప్పల్లి ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ : జులై 10 (ప్రజా జ్యోతి)**ఎమ్మెల్యే డా.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి శుక్రవారం బొప్పల్లి గ్రామం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఆసుపత్రిలోని వార్డులు, ఔట్‌పేషెంట్ విభాగం,మందుల నిల్వ,పరి శుభ్రత,వైద్య సిబ్బంది హాజరు,రోగులకు అందుతున్న చికిత్స తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి ఆసుపత్రికి వచ్చిన రోగులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నాణ్యమైన వైద్య సేవలు అందించి ఆసుపత్రిలో అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడా లని,పరిశుభ్రతతోపాటు సేవల విషయంలో నిర్లక్ష్యం వహించరాదని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీచేశారు.ప్రజల ఆరోగ్యమేప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందనిఅన్నారు.

## నారాయణ పేట జిల్లాలో దారుణం

-రైల్వే స్టేషన్ లో పసికందును వదిలేసిన తల్లి





**క్రిష్ణా మండలం జులై 10 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా కృష్ణా మండల కేంద్రంలోని స్థానిక రైల్వే స్టేషన్‌లో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. గుర్తు తెలియని ఓ మహిళ నవజాత మగ పసికందును రైల్వే స్టేషన్ ఆవరణలో వదిలేసి వెళ్లిపోవడం కలకలం రేపింది. శుక్రవారం ఉదయం పసికందు ఏడుపు వినిపించడంతో ప్రయాణికులు, రైల్వే సిబ్బంది గమనించారు. వెంటనే రైల్వే పోలీసులకు సమాచారం అందించారు.